పత్రికా ప్రకటన

ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన పనులను వెంటనే ప్రారంభించాలి

వీఎంఆర్డీఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు

వీఎంఆర్డీఏ, డిసెంబర్ 30: ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేసిన వీఎంఆర్డీఏ పనులను వెంటనే ప్రారంభించాలని వీఎంఆర్డీఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు అధికారులకు ఆదేశించారు.

సోమవారం స్పందన అనంతరం ఇంజినీరింగ్ పనుల పై ఈఈ వారీగా కమిషనర్ సమీక్షించారు. ముఖ్య మంత్రి శంకుస్థాపన చేసిన పనులకు అవసరమైన సాంకేతిక పరమైన అనుమతులన్ని ప్రారంభానికి ముందే పక్కాగా తెచ్చుకోవాలని సూచించారు. అందుకు సంబంధిత ఈ ఈ లు వెంటనే ప్రతిపాదనలను తయారు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రస్తుతం చేపడుతున్న పనులను నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ఈ ఈ వారీగా, పని వారీగా సమీక్షిస్తూ, ఏ ఏ పనులు ఎప్పటికి పూర్తి కావాలి, టైమ్ లైన్ లో ఎంత పని పూర్తయ్యిందని ఆరా తీశారు. కొన్ని పనులు జరాగాల్సిన కంటే తక్కువగా జరిగినందున ఆలస్యానికి గల కారణాల పై ఆరా తీశారు. ఏదో చిన్న అవాంతరం వచ్చిందని మొత్తం పనులు ఆపేయవద్దని, ప్రతి పనికి సూక్ష్మ ప్రణాళికలు వేసుకొని అవాంతరాలను అధిగమించి వేగవంతం చేయాలని సూచించారు. ఇప్పటికే

పూర్తయిన పనులన్నిటి జాబితాను అందజేయాలని, త్వరలో ప్రారంభోత్సవలకు సిద్ధం కావాలని అన్నారు.

మాస్టర్ ప్లాన్ రహదారులను మాస్టర్ ప్లాన్ లో పొందుపరచునపుడు , సహజ వనరులను దృష్టి లో పెట్టుకోవడమే కాక జనాభా నిష్పత్తికి అనుగుణంగా ఉండేలా చూడాలని చీఫ్ అర్బన్ ప్లానర్ సురేష్ కు సూచించారు. ఈ వారం గ్రీవెన్స్ కు 3 దరఖాస్తులు అందగా అలాట్మెంట్, సి.యు.పి , ఎస్టేట్ విభాగాలకు అందిస్తూ వారం లోగా పరిష్కారం అయ్యేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా గతం లో అందిన గ్రీవెన్స్ దిస్పోసల్ పై సమీక్షించారు.

ఈ కార్యక్రమం లో సెక్రెటరీ శ్రీనివాస్, ఎస్.ఈ రామ్మోహన్ రావు , చీఫ్ అక్కౌంట్స్ అధికారి, ఎస్టేట్ అధికారి, ఈఈ లు , ప్లానింగ్ అధికారులు తదితరులు హాజరైనారు.

జారీ: పిఆర్ ఓ, వి ఎం ఆర్ డి ఏ